ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 09.11.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మహారాష్ట్రలోని మరార్ వాడ, విదర్భ ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు మహారాష్ట్ర ఎన్నికల సభలో చెప్పారు.
2. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునేందుకు పరిశోదన, సృజనాత్మకత కీలకమని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ కర్ చెప్పారు.
3. ఇజ్రాయెల్, గాజా సంఘర్షణలో ఇంతవరకు మరణించిన వారిలో 70 శాతం మహిళలు, పిల్లలేనని యునైటెడ్ నేషన్స్ మానవ హక్కుల కార్యాలయం వెల్లడించింది.
4. ఐబీఎస్ ఎఫ్ ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్ షిప్ టైటిల్ ను మన దేశానికి చెందిన పంకజ్ అధ్వాని ఈ రోజు గెలుచుకున్నారు.

-----------------------------

**MAHA - PM AKOLA RALLLY**

మహారాష్ట్ర అమ్రావతిలో టెక్స్టైల్ పార్క్కు శంకుస్థాపన చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం పత్తి రైతులకు పరిశ్రమలు, మౌలిక వసతులను కల్పించిందని సీనియర్ బిజెపి నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఈ టెక్స్టైల్ పార్క్ పత్తి రైతుల శ్రేయస్సుకు మార్గాన్ని సుగమం చేస్తుందని మోదీ పేర్కొన్నారు. విదర్భ

ప్రాంతంలోని అకోలాలో నిర్వహించిన తన మొదటి ఎన్నికల ర్యాలీలో ప్రధానమంత్రి ప్రసంగిస్తూ... విదర్భలోని సాగునీటి ప్రాజెక్టుల ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావించారు. దేవేంద్ర ఫడ్నవిస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన సాగునీటి ప్రాజెక్టులను గత మహా వికాస్ అఘాడి ప్రభుత్వం నిలిపి వేసిందని అన్నారు. రాష్ట్రంలో మహాయుతి కూటమి తిరిగి అధికారంలోకి వచ్చాక, వైన్ గంగా, నల్ గంగా, పైన్ గంగా నదులను అనుసంధానించే ప్రాజెక్టును మంజూరు చేస్తామని, ఈ ప్రాజెక్టు ద్వారా పశ్చిమ విదర్భ ప్రాంతంలోని నాగపూర్, వార్ధా జిల్లాలతో సహా మొత్తం ఐదు జిల్లాలను నీటిపారుదల కిందికి తీసుకువస్తామని ప్రధానమంత్రి పేర్కొన్నారు. తమ ప్రభుత్వం మూడవసారి అధికారం లోకి వచ్చాక, మహారాష్ట్రలోని అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులతో సహా కోట్లాది రూపాయల విలువైన అనేక అభివృద్ధి తమ ప్రభుత్వం చేపట్టిందని మోదీ అన్నారు. మహారాష్ట్ర ప్రతిష్టను పెంచిన మరాఠీ భాషకు తమ ప్రభుత్వం శాస్త్రీయ భాషా హోదాను కల్పించిందని కూడా మోదీ గుర్తు చేశారు.

**NSD**

-------------------------------

**FUR. ADD MAHA PM AKOLA RALLY**

అధికార మహాయుతి ప్రభుత్వం వ్యాపారాలను, పరిశ్రమలను మహారాష్ట్ర నుంచి గుజరాత్ కు మార్చిందని శివసేన (యుబిటి) అధినేత ఉద్ధవ్ ఠాక్రే విమర్శించారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు సంబంధించిన సమస్యలపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్సిపి అధినేత శరద్ పవార్ బీడ్ లోని పర్లీ, అష్టిలలో ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. కాంగ్రెస్ అధినేత మల్లికార్జున ఖర్గే ఈరోజు

అమ్రావతి, నాగపూర్ నార్త్ అసెంబ్లీ నియోజకవర్గాలలో రెండు ర్యాలీలలో ప్రసంగించనున్నారు.

**NSD**

---------------------------

**JHARKHAND : CAMPAIGNING**

జార్ఖండ్లో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఎన్డీఏ, ఇండి కూటమికి చెందిన నేతలు తమ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఓటర్లను ఆకట్టుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు, రోడ్ షోలు నిర్వహిస్తున్నారు. పాలము లోని ఛతర్ పూర్ లో నిర్వహించిన ఎన్నికల సభలో పాల్గొన్న బిజెపి సీనియర్ నేత అమిత్ షా రాహుల్ గాంధీ ఓబీసీ, దళిత, గిరిజన వ్యతిరేకి అని విమర్శించారు. మరోవైపు జార్ఖండ్ ముక్తి మోర్చా రాష్ట్రంలో చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని బిజెపి చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ విరుచుకుపడ్డారు. రాంచీలో జరిగిన ఎన్నికల ర్యాలీలో సోరెన్ ప్రసంగిస్తూ.... ఏ ప్రాతిపదికన జార్ఖండ్లో బంగ్లాదేశీ చొరబాటుదారుల గురించి బిజెపి నేతలు ప్రస్తావించారని ఆయన విమర్శించారు. RJD, AJSU ఇతర వామపక్ష పార్టీల నేతలు కూడా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ర్యాలీలలో ప్రసంగిస్తున్నారు.

**NSD**

------------------------------

**VP - NIT**

వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునేందుకు పరిశోదన, సృజనాత్మకత కీలకమని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ కర్ చెప్పారు. న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 4వ స్నాతకోత్సవ వేడుకలో ప్రసంగిస్తూ ఉపరాష్ట్రపతి... పరిశోధన, నైపుణ్యం, ఆవిష్కరణల రంగంలో మన దేశం ఎంత ఉన్నత స్థానంలో ఉందో

వివరిస్తూ, ప్రపంచ  విద్యాసంస్థలు ఆవిష్కరణలు, పరిశోధనల మూలంగా తమ సామర్థ్యాన్ని ఉపయోగించుకోవాలని ఆయన  కోరారు.  కార్పొరేట్ సంస్థలు గణనీయమైన సహకారం అందించి ఈ మిషన్‌కు మద్దతు ఇవ్వాలని కూడా ధన్ కడ్ పిలుపునిచ్చారు.  వ్యాపారం, వాణిజ్య సంఘాలు పరిశోధనలకు ఆజ్యం పోయడానికి, ఆర్థిక సహకారాల ద్వారా ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యలో పెట్టుబడి మానవ వనరులను సుసంపన్నం చేయడంతో పాటు, మన వర్తమానం, భవిష్యత్తు రెండింటినీ సురక్షితంగా ఉంచడానికి, సమాజానికి సేవ చేయడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గం అని ఉపరాష్ట్రపతి అన్నారు. విద్య అంతర్లీనంగా సమాజానికి సేవ చేస్తుందని చెప్తూ, విద్యను ఎప్పుడూ వాణిజ్యంగా చూడరాదని, సమాజానికి తిరిగి దోహదపడే బాధ్యత, కర్తవ్యంగా మాత్రమే చూడాలని కోరారు.

**NSD**

---------------------------

**SL TEA RECOVERY**

ఐదు నెలల్లో మొదటిసారిగా వేలం సమర్పణలు 6 మిలియన్ కిలోగ్రాముల మార్కును దాటడంతో శ్రీలంక  టీ పరిశ్రమ ఈ వారం మెరుగుపడింది. శ్రీలంక ఆర్థిక వ్యవస్థకు టీ ఎగుమతులు చాలా అవసరం. ఇది ఉపాధిని కల్పించడంతో పాటు, గ్రామీణ అభివృద్ధికి, ఆర్థిక సవాళ్ల మధ్య విదేశీ మారక నిల్వలను పెంచడంలో సహాయపడుతుంది. కాగా శ్రీలంకకు చెందిన సిలోన్ టీ,  UK, ఐరోపా, జపాన్ వంటి మార్కెట్లలో ప్రసిద్ధి చెందింది.

**NSD**

---------------------------------

**WORLD IMMUNIZATION DAY**

అంటువ్యాధులను నివారించడంలో, ప్రజారోగ్యాన్ని పరిరక్షించడంలో టీకాలు పోషించే కీలక పాత్ర గురించి అవగాహన పెంచే లక్ష్యంతో రేపు ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ రోగనిరోధక దినోత్సవం జరుపుకుంటారు. ప్రతి ఒక్కరికీ ప్రాణాలను రక్షించే టీకాలు అందుబాటులో ఉండేలా నిరంతరం కృషి చేయాల్సిన అవసరాన్ని ఈరోజు ప్రముఖంగా ప్రస్తావిస్తారు. రోగ నిరోధక కార్యక్రమాలతో పోలియో, ప్రసూతి, నవజాత శిశువు ధనుర్వాతం వంటి అనేక ప్రాణాంతక వ్యాధులను నిర్మూలించడంలో భారత్ గణనీయమైన పురోగతిని సాధించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను, దేశ పూర్తి రోగనిరోధక కవరేజ్ 93.23 శాతానికి చేరింది.

**NSD**

-------------------------

**UNHRC**

ఇజ్రాయెల్, గాజా ఘర్షణలో మరణించిన వారిలో 70 శాతం మంది మహిళలు, పిల్లలేనని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం తెలిపింది. ఇది అంతర్జాతీయ మానవతా చట్టం ప్రాథమిక సూత్రాల ఉల్లంఘనే అని ఖండించింది. ఇందులో 44% మంది బాధితులు పిల్లలేనని, ముఖ్యంగా 5 నుంచి 9 సంవత్సరాల లోపు వాళ్లే అని తెలిపింది. నివేదిక వెలువడిన తర్వాత గాజాలో పౌరుల మరణాలను ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రధాన అధికారి వోల్కర్ టర్క్ ఖండించారు. పౌరులపై విస్తృతంగా లేదా క్రమబద్ధంగా దాడులు చేస్తే, మానవత్వానికి వ్యతిరేకంగా దాడులు జరుగుతాయని ఆ నివేదిక హెచ్చరించింది. ఇదిలా ఉండగా జెనీవాలోని ఇజ్రాయిల్ దౌత్య మిషన్ ఈ నివేదికను నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నామని వెల్లడించింది.

**NSD**

-------------------------

**CAQM AIR QUALITY**

వాయు కాలుష్యాన్ని పరిష్కరించడానికి గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ కింద అమలు చేస్తున్న చర్యల పురోగతిని, ప్రభావాన్ని సమీక్షించడానికి వాయు నాణ్యత నిర్వహణ కమిషన్(CAQM) ఛైర్‌పర్సన్, ఈ రోజు న్యూఢిల్లీలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కీలక శాఖలు, ఏజెన్సీలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. కాగా, అన్ని సంబంధిత శాఖలు, అధికారులు, ఏజెన్సీలు, కమిషన్ జారీ చేసిన ఆదేశాలను ఖచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, అన్ని స్థాయిలలో జవాబుదారీతనాన్ని నిర్ధారించాలని తెలియజేశారు.

**NSD**

----------------------------------

**CELEBRATIONS:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి అవుతున్నందున ఈ నెల 14 వ తేదీ నుండి డిసెంబర్ 9 వ తేదీ వరకు 26 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ ఉత్సవాల నిర్వహణపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం ఉప ముఖ్యమంత్రి అధ్యక్షతన ఈరోజు సచివాలయంలో జరిగింది. భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో దేశంలోని మరే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టలేని ఎన్నో విప్లవాత్మక, ఊహకు అందని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. ఈ 26 రోజుల కార్యక్రమాల్లో ప్రభుత్వ గ్యారెంటీ పథకాలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై

చైతన్య పరుస్తామని తెలిపారు. ఇప్పటికే 50 వేల ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని, దాదాపు రూ. 18 వేల కోట్ల రూపాయల వ్యవసాయ రుణాల మాఫీ చేయడంతోపాటు మహిళా సంఘాలకు 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందచేశామని గుర్తు చేశారు.

**DESK**

-------------------------------

## EVE BILLIARDS- IBSF

ఐబీఎస్ ఎఫ్ ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్ షిప్ టైటిల్ ను మన దేశానికి చెందిన పంకజ్ అద్వాని ఈ రోజు గెలుచుకున్నారు. ఈ రోజు మధ్యాహ్నం ఖతార్ లోని దోహాలో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో  పంకజ్ ఇంగ్లాండ్ కు చెందిన రాబర్ట్ హాల్ ను ఓడించారు. కాగా నిన్న జరిగిన సెమీ ఫైనల్ లో పంకజ్ మన దేశానికి చెందిన సౌరవ్ కోఠారీని 4-2 తేడాతో ఓడించాడు.

**NSD**

------------------------------------

**EVE. VP-NIT**: Vice President Jagdeep Dhankhar today emphasised that

research and innovation, in a sense, are key to the attainment of the goal of a developed nation. Addressing the 4th Convocation Ceremony of the National Institute of Technology in New Delhi today, Mr. Dhankhar highlighted how high the country ranks in the field of research and innovation, which will define its prowess to the global community. He further urged educational institutions to harness their potential as crucibles of innovation and research. Mr. Dhankhar also called upon corporate entities to support this mission through substantial contributions. He stressed that associations of trade, industry, business, and commerce must come forward to fuel research and spur innovation through liberal financial contributions.      The Vice President Jagdeep Dhankar also emphasised that investment in education is the most impactfull way to serve society  as

it enriches human resources and secures both our present and future. He said that education, at its core, is service to society. He underlined that education should never be viewed as commerce, noting that it is an obligation, a duty, a divine calling to contribute back to society. Highlighting that Alumni are, in many ways, the lifeline of an institution, Mr Dhankar strongly encouraged the establishment of an alumni fund with regular annual contributions. He added that some of the world's leading institutions thrive on the enduring support and enthusiasm of their alumni.

**CAQM AIR QUALITY**

Chairperson of Commission for Air Quality Management, CAQM convened a meeting in New Delhi today to review the progress and effectiveness of the actions being implemented under the Graded Response Action Plan to tackle air pollution. The meeting was attended by the Chief Secretary of Delhi, and senior officials from key departments and agencies of Delhi government. During the meeting, it was strongly reiterated that all relevant departments, authorities, and agencies are required to strictly implement the directions issued by the Commission, in its letter and spirit. The importance of strict and uncompromising enforcement was underscored. It was emphasized that immediate and firm action must be taken against any violators, ensuring accountability at all levels. The preventive actions being undertaken include intensifying mechanised sweeping of roads, water sprinkling and use of anti-smog guns for dust abatement measures. The Commission expressed concern regarding the slow pace of resolution and the growing backlog of pending complaints being handled by the respective agencies. It was strongly emphasized that every case of violation must be treated with urgency and addressed promptly to ensure swift resolution.

**SL TEA RECOVERY**

Sri Lanka's tea industry saw a modest recovery this week as auction offerings crossed the 6 million kilogram mark for the first time in five months, marking a hopeful yet cautious step forward. Low Growns, comprising the bulk of offerings at 2.5 million kilograms, showed mixed performance, with high-quality leafy teas holding firm but lesser grades struggling to attract buyers. It was reported that overall quality of tea

showed higher availability of fair average quality tea, and many varieties seeing decline due to variable quality.

Tea exports are essential to Sri Lanka's economy, providing employment and supporting rural development. The country's signature Ceylon tea, particularly popular in markets like the UK, Europe, and Japan, helps bolster foreign exchange reserves amid economic challenges. Despite less activity from some Western buyers, selective interest from regions like Japan and China remained steady.

**REV. MAHA.-PM -RALLY**

Prime Minister and senior BJP leader Narendra Modi today said that the Mahayuti government has worked relentlessly for the development of Marathwada region of Maharashtra. Addressing a rally in Nanded, Mr. Modi said that in the last two and half years, the Marathwada region has seen investment of more than 80 thousand crore rupees. He highlighted 11 irrigation projects in the region. He also emphasized key developments like the Delhi-Mumbai Industrial Corridor, Rail Coach Factory, Logistic Park, Samruddhi Highway, Shaktipeeth Expressway, and new flights from Nanded to Delhi and Adampur, expressing confidence in the creation of numerous local employment opportunities. The Prime Minister said that the BJP formed a government with a record majority in Haryana. Along with Legislative Assembly elections, by polls for the Nanded Lok Sabha seat will also be held on 20 November.<>

**REV. EVE BILLIARDS- IBSF**

India's Pankaj Advani has won IBSF World Billiards Championship 150-up format title. He defeated England's Robert Hall in the final clash of the tournament at Doha in Qatar this afternoon. Earlier, Pankaj had defeated his compatriot Sourav Kothari 4-2 in the semifinal yesterday. Sourav settled for the bronze medal. <><><>

**[BYTE- Dhankar (https://x.com/VPIndia/status/1855159977016803583)]**

The Vice President also emphasised that the present generation have scripted new milestones in industry without any family background, with education as their only prowess. On the occasion, the Vice President also

awarded the meritorious students of the Institute.

**<><>PALLAVI/1548 HRS**

**SANT** **DP-II**
**09.11.2024**
**UNHRC- GAZA**

The United Nations Human Rights Office said that nearly 70 percent of the fatalities in the Gaza war were women and children. It condemned it as a systematic violation of the fundamental principles of international humanitarian law. Overall, 44 percent of the victims were children, with the biggest single category aged five to nine.

United Nations human rights chief Volker Turk has condemned the killing of civilians in Gaza, after the report came out. The report warned that widespread or systematic attacks on civilians could amount to crimes against humanity. Meanwhile the Israel's diplomatic mission to the U.N. in Geneva said it categorically rejected the report.

**SANYUKTA/NET/1350HRS**

**SANT** **DP-I**
**09.11.2024**

**WORLD IMMUNIZATION DAY**

World Immunization Day will be observed across the globe tomorrow with the aim to raise awareness about the vital role vaccines play in preventing infectious diseases and protecting public health. This day also highlights the need for continued efforts to ensure every individual has access to life-saving vaccines.

With its immunization initiatives, India has made significant progress in the elimination of several deadly diseases, including polio and maternal and neonatal tetanus. In the financial year 2023-24, the country’s Full Immunization Coverage reached 93.23 per cent. Through the Universal Immunization Programme (UIP), free vaccines are provided for 12 diseases, including polio, measles, and hepatitis B. U-WIN, a portal that provides fully digitized records of vaccination for pregnant women and

children from birth to 17 years, is now available in 11 regional languages, including Hindi. As of September this year, the platform has registered 6.46 crore beneficiaries, conducted over 1.04 crore vaccination sessions, and recorded 23.06 crore administered vaccine doses.

India’s COVID-19 Vaccination Programme, launched in January 2021, has been a global success. By January last year, the program had administered over 220 crore doses, covering 97 per cent of eligible citizens with at least one dose and 90 per cent with both doses.

**<><>PALLAVI/1326 HRS**

**SANT :: MADHVI DP-I**
**09.11.2024**
**DAY JHARKHAND -CAMPAIGNING**

In Jharkhand, election campaigning is in full swing. Leaders of both NDA and I.N.D.I.A bloc are making whirlwind tour across the state to woo voters in favour of their party candidates. Addressing an election meeting at Chhatarpur in Palamu Senior BJP leader Amit Shah accused Rahul Gandhi of being anti OBC,Dalit and tribal.

**( S/B AMIT SHAH )**

On the other hand chief minister Hemant Soren took a sharp jibe at the Bharatiya Janata Party after it accused the Jharkhand Mukti Morcha of patronising infiltrators in the state.

Addressing a poll rally in Ranchi Soren wondered on what basis the BJP and its leaders claim about Bangladeshi infiltration in Jharkhand, "when there is no identification"

**( S/B HEMANT SOREN )**

Leaders of RJD ,AJSU and left parties are also addressing poll rallies in different parts of the state.

Elections to the 81-member Assembly will be held in two phases on the 13th and 20th of this month, while counting will take place on the 23rd of November.

**K K.LAL/ RANCHI/MAIL/1340 HRS**

**CELEBRATIONS :**

Deputy Chief Minister Bhatti Vikramarka Mallu announced that the State will host large-scale public celebrations to mark first anniversary of "People's Government" under Chief Minister Revanth Reddy. Beginning on $14^{th}$ of this month and running until December 9, the 26-day State-wide celebrations will highlight the government's accomplishments and its commitment to the people of State. The announcement came after a meeting at the Secretariat of the Cabinet sub-committee on the subject, chaired by Deputy CM Bhatti Vikramarka today. Deputy CM Bhatti Vikramarka explained the State's achievements over past year, noting numerous development and welfare programs have greatly benefited the public. During the celebrations, public awareness campaigns will promote government welfare schemes such as free bus travel for women, 500 rupees gas cylinders, 200 units of free electricity, Rajiv Arogya Shri, and the Indira Mahila Shakti program. He also mentioned that the government has provided 50,000 jobs, waived 18,000 crore in agricultural loans, and granted 20,000 crore rupees.